www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 30 డిసెంబర్ 2022
5
తూర్పుగోదావరి

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

ప్రజాశక్తి -దేవరపల్లి

మండలంలో యర్న గూడెం గ్రామం గండి చెరువులో విద్యుత్ స్తంభం చెరువులోకి ఒరిగింది. విద్యుత్ సరఫరా చేసే లైన్లు స్తంభానికి ఉండటంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. సుమారు రెండు గంటల తర్వాత సంఘటనా స్థలానికి చేరుకున్న విద్యుత్ సిబ్బంది విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. కొంత కాలం నుంచి ఈ స్తంభం ఒరికే ఉన్నా అధికారులు పట్టించుకోలేదని స్థానికులు తెలిపారు.

చెరువులోకి ఒరిగిన విద్యుత్ స్తంభం

రవాణా శాఖలో 'స్మార్ట్' కొరత

కార్డుల లేక నిలిచిన డ్రైవింగ్ లైసెన్స్‌లు, ఆర్‌సిలు
మరోపక్క తనిఖీలతో వాహనదారులు బెంబేలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

రవాణా శాఖను స్మార్ట్ కార్డుల కొరత వేధిస్తోంది. డ్రైవింగ్ లైసెన్స్‌లు, రిజిస్ట్రేషన్‌లకు సంబంధించి కార్డులు పంపిణీ ఏడాదిగా నిలిచిపోయింది. డ్రైవింగ్ లైసెన్స్‌లు 12 నెలల నుంచి, రిజిస్ట్రేషన్లకు సంబంధించిన కార్డులు గతేడాది నవంబరు నుంచి పంపిణీ చేయట్లేదు. దీంతో జిల్లాలో వేలాది మంది వాహనదారులు స్మార్ట్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. పివిసి కార్డులు సరఫరా చేసే కాంట్రాక్టర్‌ను నియమించక పోవడం వల్లే కొరత ఏర్పడిందని సమాచారం. గతంలో ఆర్‌సి కార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు మంజూరైన కొన్ని రోజులకే పోస్టల్ శాఖ ద్వారా వాహన చోదకుల ఇంటికి పంపించేవారు. ప్రస్తుతం డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్లు చేసుకునే వారంతా ప్రైవేటు నెట్ సెంటర్లను ఆశ్రయిస్తున్నారు. అక్కడ నుంచి లైసెన్స్ పేపరును డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. వాటినే వినియోగించుకుంటున్నారు. కార్డులు తమ వెంట తీసుకువెళ్లేందుకు వాహన చోదకులకు సౌకర్యంగా ఉండేవి. అవి లేకపోవటంతో తనిఖీల సమయంలో చిరిగిపోతున్నాయి.

ప్రభుత్వ ఆదేశాలు రాగానే చర్యలు...

జిల్లాలో లైసెన్సు కార్డులు జనవరి నుంచి, రిజిస్ట్రేషన్ కార్డులు గత ఏడాది డిసెంబరు నుంచి పంపిణీ నిలిచిపోయింది. వాటికి ప్రత్యామ్నాయంగా పేపరు ద్వారా యాప్‌లో డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించాం. కొత్త జిల్లాలు ఏర్పటంతో సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వెలువడిన అనంతరం యుద్ధప్రాతిపదికన కార్డులు అందజేసేందుకు చర్యలు తీసుకుంటాము.

- కృష్ణారావు. రవాణా శాఖ జిల్లా అధికారి.

తనిఖీలు, జరిమానాలతో వాహనదారులు బెంబేలు

జిల్లాలో రవాణా శాఖతో పాటు, పోలీసుల తనిఖీలు చేయటం, జరిమానాలు విధించటం మామూలుగానే కొనసాగుతున్నాయి. దీంతో వాహన చోదుకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రవాణా శాఖ అధికారులకు అధికారులు లైసెన్స్‌లు జారీ, వాహనాలను తనిఖీ చేసి ఫిట్‌నెస్ సర్టిఫికేట్‌లు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలతో పాటు రహదారులపై వాహనాలు తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధించాలి. పోలీసు శాఖ సైతం చలాన్ల రూపంలో రెవెన్యూపై దృష్టి సారించాలని ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశిస్తోందని సమాచారం. అయితే వాహన దారులకు అందించాల్సిన సేవలపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదు. వేలాదిగా పెండింగ్‌లో పడుతున్నాయి. మరోవైపు పోలీస్ శాఖ కూడా డ్రైవింగ్ లైసెన్స్‌లపై దృష్టి పెడుతోంది. వాహనదారులను ప్రశ్నిస్తోంది. స్మార్ట్ కార్డులు లేకపోవడం వల్ల ఇటీవల టెస్ట్‌లో ఉత్తీర్ణులైన వారంతా డ్రైవింగ్ లైసెన్స్‌లు పొందలేకపోతున్నారు. తనిఖీల సమయంలో రూ. వేలల్లో చలాన్లు చెల్లించాల్సి వస్తోంది.

లైసెన్స్‌లు, ఆర్‌సి కోసం వాహనదారు లు క్యూ

డ్రైవింగ్ లైసెన్స్‌లు, ఆర్‌సి కోసం వాహనదారు లు క్యూ కడుతున్నారు. జిల్లాలో ఏడాది కాలంలో సుమారు లక్షకుపైగా వాహనాలు రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్టు సమాచారం. అయితే ఎవరికీ ఆర్‌సి కార్డులు జారీ చేయలేదు. రిజిస్ట్రేషన్ ఫీజులు, డ్రైవింగ్ లైసెన్సుల మంజూరుతో పాటు, జరిమానా రూపంలోనూ రూ. కోట్లలో ప్రభుత్వానికి ఆదాయలం లభిస్తోంది. ఈ నేపధ్యంలోనే జాతీయ, రాష్ట్ర రహదారులపై నిత్యం వాహనాల తనిఖీలు విస్తృతంగా జరుగుతున్నాయి.. ద్విచక్ర వాహనాలతో పాటు భారీ వాహనాలు, ఆటోలకు జరిమానాలు విధిస్తున్నారు. లక్ష్యాలను చేరుకోకుంటే ప్రభుత్వం నుంచి ఒత్తిళ్లు ఎదురవుతు న్నాని సమాచారం. ప్రతి ఏటా పెరుగుతున్న లక్ష్యాలను చేరుకోలేని పక్షంలో క్షేత్రస్థాయి సిబ్బందిపై మరింత ఒతిత్తిడి పెరుగుతోందని తెలుస్తోంది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందింది రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్సుల కార్డులు జారీ చేయాలని వాహన చోదకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

సిఎం పర్యటనా ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి జిల్లా పర్యటనా ఏర్పాట్లను మంత్రులు వేణు, వనిత, ఎంపీలు మిథున్‌రెడ్డి, భరత్‌రామ్, జోను తదితరులతో కలిసి కలెక్టర్ కె.మాధవీలత గురువారం పరిశీలించారు. మున్సిపల్ స్టేడియం, మినీ బైపాస్ రహదారి, ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్స్, ఎస్‌కెవిటి కళాశాల గ్రౌండ్స్, వివిఎల్.పురం లారీ స్టాండ్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. సిఎం పర్యటన నిమిత్తం స్టేడియం నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. హెలీకాప్టర్ ల్యాండింగ్ కోసం సాంకేతిక నిపుణులు స్టేడియం వద్ద ఏర్పాట్లను పరిశీలిం చారన్నారు. అక్కడ నుంచి ఆర్ట్స్ కళాశాల మైదా నంలో ఏర్పాటు చేసే సభా ప్రాంగణానికి సిఎం రోడ్డుమార్గంలో వస్తారన్నారు. జిల్లాల నుంచి వచ్చే వాహనాల పార్కింగ్, ప్రముఖులకు చెందిన వాహనాల పార్కింగ్ కోసం ప్రాంతా లను గుర్తించినట్లు మాధవీలత తెలిపారు. నగరంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యా మ్నాయ మార్గాలపై పోలీసు అధికారులతో కలిసి పరిశీలించినట్లు కలెక్టర్ తెలిపారు. వారి వెంట ముఖ్యమంత్రి కార్యక్రమాల సలహాదారు ఎంఎల్‌సి తలశిల రఘురాం, ఎంఎల్‌ఎలు జక్కంపూడి రాజా, తలారి వెంకట్రావు, సత్తి సూర్యనారాయణ రెడ్డి, జడ్‌పి ఛైర్మన్ వేణు గోపాలరావు, జెసి, ఆర్‌డిఒ తదితరులున్నారు.

మహిళా కళాశాలలో ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు డి.అశోక్‌కుమార్ ఎస్‌ఎఫ్‌ఐ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎస్‌ఎఫ్‌ఐ ఉమెన్స్ కాలేజ్ కమిటీ అధ్యక్షులు కె.ప్రసన్న అధ్యక్షతన ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక ఉమెన్స్ కళాశాల ఆవరణలో గురువారం నిర్వహించారు. తొలుత స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎస్.రాజా మాట్లాడారు. 1970 నుంచి దేశవ్యాప్తంగా ఏర్పడిన విద్యార్థి సంఘం ఎస్‌ఎఫ్‌ఐ అన్నారు. అప్పటి నుంచి విద్యార్థుల సమస్యలపై పోరాడుతూనే ఉందన్నారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో ఎస్‌ఎఫ్‌ఐ ముందుకు వెళుతుందన్నారు. భవిష్యత్తులోనూ ఎటువంటి సమస్యలు వచ్చినా వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ కమిటీ సభ్యులు ఆర్.సురేఖ, ఎస్.అర్చన, కె.రాధ, ఐ.దీపిక, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎఫ్ఎఫ్ఐ జిల్ల కార్యదర్శి రాజా

పార్డ్ ఇండియా స్కాలర్‌షిప్‌ల పంపిణీ

ప్రజాశక్తి -దేవరపల్లి

మండలంలోని యర్నగూడెంలో పార్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యాలయంలో విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను గురువారం పంపిణీ చేశారు. సంస్థ వ్యవస్థాపకులు బేతాల వీరస్వామి కమిటీ మెంబర్ల సారధ్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ మేరకు కేక్ కట్ చేసి పంచారు.. ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా సేవలో పార్డ్ ఇండియా 12 ఏళ్లుగా సేవలు అందిస్తుందన్నారు. సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. అనంతరం ఆరుగురు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యులు డి.రాజారావు, వి.ఆనందస్వరూప్, డి.రవీంద్ర మానవత మండల అధ్యక్షులు జి.వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలతో జీవితాలు నాశనం

ప్రజాశక్తి - గోపాలపురం

మాదక ద్రవ్యాలను వాడకం వల్ల జీవితాలు నాశనమవుతాయని, వీటిని దూరంగా ఉండాలని కొవ్వూరు డిఎస్‌పి విఎస్ఎన్.వర్మ యువతకు సూచించారు. గురువారం వార్షిక తనిఖీల్లో భాగంగా గోపాలపురం పోలీస్ స్టేషన్ ఆయన సందర్శించారు. రికార్డులు పరిశీలిం చారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లో సైతం యువత గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల బారినపడి భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారన్నారు. క్రైమ్ రేటు నివారించడంలో భాగంగా తమ సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నామన్నారు. ఈనెల 31వ తేదీ రాత్రి జరుపుకునే వేడుకల్లో మద్యం సేవించి ట్రిపుల్ డ్రైవింగ్, రాత్రివేళ ముగ్గులు వేసుకునే యువతుల పట్ల టీజింగ్‌కి పాల్పడినా, సంక్రాంతి ముగ్గులను పాడుచేసినా, అల్లర్లు సృష్టించినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో సివిల్ కేసులు విషయంలో సమస్యలు తీవ్రస్థాయిలో వెళ్లకుండా ముందస్తుగా సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తున్నామని తెలిపారు. గంజాయి వినియోగం, తరలింపుపై ప్రత్యేక దృష్టి సారించా మని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా పరివర్తన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కె.రామకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.1

ప్రజల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం

ప్రజాశక్తి - గోపాలపురం

రాష్ట్ర ప్రభుత్వం నానా భారాలు వేసి ప్రజల నడ్డి విరుస్తుందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకటరాజు విమర్శించారు. గురువారం మండలంలోని బీమోలులో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత వంగవీటి మోహన రంగ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ఇంటింటా పర్యటించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న దివాలాకోరు విధానాలను వివంచారు. కందుకూరు మృతులకు సంతాపంగా కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రొంగల సత్యనారాయణ, రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కొర్లపాటి రాము, నాయకులు పి.నాగేంద్ర, ఎం.రమేష్, జె.శ్రీనివాసరావు, ఎన్. దొరబాబు, బి.మోహన్, డి.అప్పారావు, పాల్గొన్నారు.

పేదల కడుపుగొడుతున్న వైసిపి సర్కార్

ప్రజాశక్తి-కడియం

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పేదల కడుపులు కొడుతోందని రూరల్ ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. కడియపుసావరంలో స్థానిక టిడిపి నాయకులతో కలిసి నిర్వహించిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలుత కందుకూరు మృతుల కుటుంబాలకు సంతాపంగా రెండు నిమిషలు మౌనం పాటించారు. ఆయన మాట్లాడుతూ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు పరితపించిన కార్యకర్తలు మరణం కలిచివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, దీని వల్ల ప్రజలపై పడుతున్న భారాలను ఎంఎల్‌ఎ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, నాయకుల వెలుగుబంటి నాని, మార్గాని సత్యనారాయణ, సిహెచ్.శ్రీనివాస్, వి.వెంకటేశ్వరరావు, పి.శివరామకృష్ణ, పి.రామారావుచౌదరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిపిఎస్ రద్దు కోసం పాదయాత్ర

ప్రజాశక్తి - కడియం

సిపిఎస్ రద్దు చేసే వరకూ ఉద్యోగుల ఆందోళన కొనసాగుతూనే ఉంటుందని, సిపిఎస్ కమిటీ జిల్లా అధ్యక్షులు కె.రమేష్, యుటిఎఫ్ జిల్లా మహిళా అసోసియేట్ కె.విజయగౌరీ, జిల్లా కోశాధికారి ఇవిఎస్ఆర్.ప్రసాద్ పేర్కొన్నారు. యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బిఎవి.ఆనంద్ కుమార్, ఆకుల వీర్రాజు ఆధ్వర్యంలో 2కె వాక్‌ను నిర్వహించారు. కడియం బొబ్బిలి బ్రిడ్జి సెంటర్ నుంచి దేవి సెంటర్ వరకు ఉపాధ్యాయ, ఉద్యోగులు పెద్ద ఎత్తున నినాదాలతో నిరసన ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని, సిపిఎస్‌ను రద్దుచేసి ఒపిఎస్‌ను అమలు చేయాలని నినదించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. కడియం ఉప సర్పంచ్ వెలుగుబంటి రఘురామ్ మద్దతు తెలిపారు. యుటిఎఫ్, సిపిఎస్ ఉద్యోగుల సంఘ నేత ఎస్.అనిత, రాష్ట్ర నాయకురాలు రాజేశ్వరి, రాష్ట్ర కౌన్సిలర్ చిలుకూరి శ్రీనివాసరావు, యుటిఎఫ్ ప్రతినిధులు శాస్త్రి, దొరబాబు, చోడిశెట్టి బాలాజీ, రాఘవ, బంగారు నాయుడు, అల్లాడ బాలాజీ, గొల్లపల్లి సత్యనారాయణ, ఇందిరా, తదితరులు పాల్గొన్నారు. సిఐటి నాయకులు తులసి, పవన్ తదితరులు, మద్దతు పలికారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు

'బాబు పబ్లిసిటీ పిచ్చివల్లే కందుకూరు ఘటన'

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

కందుకూరు ఘటన బాధాకరమని, చంద్రబాబు పబ్లిసిటీ పిచ్చి వల్లే ఈ ఘటన చోటు చేసుకుందని హోం మంత్రి తానేటి వనిత అన్నారు. తొక్కిసలాటలో మృతి చెందిన కుటుంబాలకు ఆమె సానుభూతిని వ్యక్తం చేశారు. 40 ఇయర్స్ ఇండస్ట్రీ, 14 ఏళ్ల సిఎం అని చెప్పుకునే చంద్రబాబు రాత్రి పూట, ఇరుకు సందుల్లో సభ పెట్టడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చూపించుకునే పబ్లిసిటీ పిచ్చిలో చంద్రబాబు ఉన్నారని ఆరోపించారు. గోదావరి పుష్కరాల్లోనూ ఈ పబ్లిసిటీ పిచ్చివల్లే తొక్కిసలాట జరిగి 29 మంది ప్రాణాలను చంద్రబాబు బలితీసుకున్నారని గుర్తు చేశారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలిస్తుంటే తమ్ముళ్లు ఇక్కడే ఉండండి, మళ్లీ వచ్చి మాట్లాడతానని చంద్రబాబు చెప్పడం వెనుక అర్థం ఏంటని ప్రశ్నించారు. సిఎం జగన్ పాలనకు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. చంద్రబాబు ఎలాగైనా ప్రజల నుంచి సానుభూతిని పొందాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. కందుకూరు ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నా రని తెలిపారు. ఘటనకు కారణమైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

కందుకూరు ఘటన విచారకరం : ఎంపీ మార్గాని భరత్

నెల్లూరు జిల్లా కందుకూరులో జరిగిన ఘటన విచారకరమని ఎంపీ భరత్‌రామ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబుకు ఎక్కడ ఎటువంటి సభలు పెట్టాలో కూడా తెలియకపోవడం శోచనీయమన్నారు. ఈ ఘటనకు పూర్తిగా చంద్రబాబే బాధ్యత వహించాలన్నారు. బేషరతుగా మతుల కుటుంబాలకు, క్షతగాత్రుల కుటుంబాలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వైసిపి, ప్రభుత్వం తరపున మతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతున్నామని చెప్పారు

ప్రచారం కోసం ప్రజలు బలిచేయొద్దు : ఎంఎల్‌ఎ రాజా

నిత్యం పార్టీ నేతలతో భుజకీర్తులు తొడిగించుకునే టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు తన ప్రచారం కోసం ప్రజలను బలిచేయడం దారుణమని వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా అన్నారు. తొక్కిసలాటలో చనిపోయిన వారి కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కందుకూరులో సభ విజయవంతం అయ్యిందని చూపించుకోవడానికి చంద్రబాబు చేసిన ప్రయత్నమే తొక్కిసలాటకు కారణమయ్యిందని ఆరోపించారు.

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న హోం మంత్రి వనితను సత్కరిస్తున్న మహిళలు

క్రీస్తు జీవితం స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి - నిడదవోలు

క్రీస్తు జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని హోం మంత్రి తానేటి వనిత అన్నారు. సమిశ్రగూడెం మదర్‌థెరిస్సా విగ్రహం వద్ద శాంతి సెంటర్ బాబూ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో బ్యుధవారం రాత్రి మెగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హోం మంత్రి తానేటి వనిత, ఎంఎల్‌ఎ శ్రీనివాసనాయుడు హాజరై మాట్లాడారు. క్రీస్తు బోధనలు అనుసరించి ప్రతిఒక్కరూ సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రజలందరి సంతోషం కోరుకునే రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. అనంతరం వారు క్రిస్మస్ కేక్‌ను కట్ చేవారు. జీవారత్నం, ఎన్.అద్భుతరాజు క్రిస్మస్ సందేసం అందించారు. అనంతరం వృద్ధులు, వికలాంగులకు దుస్తులు, దుప్పట్లు అందించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి గ్రామ, సొసైటీ అధ్యక్షుడు గజ్జరపు రమేష్, నాయకులు గంగవరపు రాజేంద్రప్రసాద్, దేశాబత్తుల నాగు, అంగర శ్రీను, స్థానిక యూత్ సభ్యులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి -దేవరపల్లి

మండలంలోని కృష్ణంపాలెంలోని అంబేద్కర్ వద్ధాశ్రమంలో నల్లజర్ల మండలం చీపురుగూడెం గ్రామానికి చెందిన సామాజిక వేత్త ప్రొఫెసర్ వసంతాడ ఆనందస్వరూప్ వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఆశ్రమంలోని వృద్ధులకు, దుప్పట్లు, పండ్లు, స్వీట్లు, నిత్యావసర వస్తువులు అందించారు. ఈ సందర్భంగా ఆనంద్ స్వరూప్ మాట్లాడుతూ ఇతరులకు సేవ చేయడంలోనే నిజమైన ఆనందం ఉందన్నారు. వృద్ధులకు సేవలు చేస్తున్న ఆశ్రమ నిర్వాహకులను అభినందించారు.

'కొండలు కొల్లగొట్టింది టిడిపి నాయకులే'

రాజానగరం : టిడిపి అధికారంలో ఉన్నప్పుడు జడ్‌పిటిసిగా ఉన్న వ్యక్తే కొండలు, చెరువులను కొల్లగొట్టారని కొత్త తుంగపాడు సర్పంచ్ కొలపాటి వెంకన్న అన్నారు. మాజీ ఎంఎల్‌ఎ పెందుర్తి వెంకటేష్ అక్రమ గ్రావెల్, ఇసుక తవ్వకాలపై చేసిన ఆరోపణల నేపథ్యంలో వైసిపి నాయకులు గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వెంకన్న, దివాన్ చెరువు సొసైటీ అధ్యక్షుడు గంగిశెట్టి సోమేశ్వరావు, మండల కన్వీనర్ దూలం పెద్ద తదితరులు మాట్లాడారు. అక్రమ తవ్వకాల ద్వారా కోట్లు సంపాదించుకున్నవారు టిడిపిలో నాయకులుగా కొనసాగుతున్నరని ఆరోపించారు. నిజాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు.

8 మందిపై బైండోవర్ కేసులు

చాగల్లు : సంక్రాంతి సందర్భంగా ముందస్తుగా కోడిపందేలు, పేకాట శిబిరాలు ఇతర జూదాల నిర్వాహకులు ఎనిమిది మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసి తహశీల్దార్ కోర్టులో హాజరుపరిచామని ఎస్ఐ సిహెచ్‌వి.రమేష్ తెలిపారు. ఇప్పటివరకు 45 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

రైతులకు నువ్వుల విత్తనాల పంపిణీ

గోకవరం : మండలంలోని కొత్తపల్లి, వెంకటాపురం, రంపయర్రంపాలెం, బుల్లెద్దు పాలెం రైతులకు నూతన నువ్వుల రకాలైన జెసిఎస్-2020 వైఎల్‌ఎం-66 విత్తనాలను ప్రకృతి వ్యవసాయ అధికారి శ్యామల గురువారం పంపిణీ చేశారు. నూతన వంగడాల సాగు, యాజమాన్య పద్ధతులను వివరించారు. ముఖ్యంగా నువ్వులలో వచ్చే బూడిద తెగులు, కాయ పురుగు, వేరు కుళ్లు తెగుళ్ళు, వాటి నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం జీవామతం, వేపగింజల పొడిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెగుళ్లు విభాగం శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.చిరంజీవి, కీటక విభాగం శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.ఆదర్శ, మత్తిక విభాగం శాస్త్రవేత్త పి.రాజశేఖర్, ప్రకతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ తాతారావు , అడిషనల్ డిపిఎం వల్లీ, రీసెర్చ్ కోఆర్డినేటర్ విష్ణు చక్రం పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

అది మనం చూడం కద్సార్..!!!

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి - యంత్రాంగం

ప్రభుత్వం ఎనిమిదో తరగతి విద్యార్థులకు మంజూరు చేసిన ట్యాబ్‌లను ప్రజాప్రతినిధులు పలు పాఠశాలల్లో గురువారం పంపిణీ చేశారు. **గోకవరం** మండలం రంపయర్రంపాలెం, పెండపల్లి గ్రామాల్లో ఎపిఎంసి చైర్మన్ల ఆధ్వర్యంలో గురువారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. గోకవరం జడ్‌పిహెచ్‌ఎస్‌లో పిఎంసి చైర్మన్ కణితి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 124 మందికి, రంపయర్రంపాలెంలో పిఎంసి చైర్మన్ ఎస్.గుప్త ఆధ్వర్యంలో 67 మందికి, పెంటపల్లి ఎంపిపియుపి పాఠశాల పిఎంసి చైర్మన్ గుర్రం దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో 18 మందికి ఎంపిపి సుంకర శ్రీవల్లి, వైసిపి మండల కన్వీనర్ పాటి రాంబాబు, వైసిపి నాయకులు ఆధ్వర్యంలో ట్యాబులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంబాబు, వి.ప్రసాద్, కె.సూరారెడ్డి, చింతల అనిల్, తోలేటి రాంప్రసాద్, ఏసురత్నం, కె.శివరామకృష్ణ, వరలక్ష్మి, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **దేవరపల్లి :** యర్నగూడెం శ్రీ బొల్లిన గంగరాజు జడ్‌పి ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు సర్పంచ్ బొంతా భరత్‌బాబు చేతులమీదుగా ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర 3 ఎఫ్ ఆయిల్ పామ్ డైరెక్టర్ నరహరిశెట్టి రాజేంద్రబాబు, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, మహిళా పోలీస్ రాపాక సుమలత పతంజలి తదితరులు పాల్గొన్నారు. **నిడదవోలు** మండలంలోని సమిశ్రగూడెం జడ్‌పి హైస్కూల్లో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఎంపీ భరత్ ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబ్‌లను అందించారు. ఎంఎల్‌ఎ శ్రీనివాసనాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని శ్రద్ధగా చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **కడియం** మండలంలోని జేగురుపాడు జెడ్‌పి హై స్కూల్‌లో విద్యార్థులకు సర్పంచ్ యాదల సతీష్‌చంద్రస్టాలిన్ గురువారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు ఆకుల సుధాకర్, నాగిరెడ్డి శివాజీ, నాగిరెడ్డి మోహన్, పిఎంసి ఛైర్మన్ కె.సత్యనారాయణ, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **గోపాలపురం** మండలం హుకుంపేట జిల్లా పరిషత్ హై స్కూలులో విద్యార్థులకు సర్పంచ్ గంగారాణి, పిఎంసి ఛైర్మన్ బిక్కవోలు నాగేశ్వరరావు ట్యాబ్‌లను అందించారు. హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **దేవరపల్లి** మండలం చిన్నాయగూడెం జడ్‌పిహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు ట్యాబ్‌లను ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డి.జ్యోతిరాణి, సొసైటీ చైర్మన్ జి.జగదీష్, వైసిపి నాయకులు జి.రాంబాబు, మాజీ ఎంపిపి ఎం.గంగరాజు, వైసిపి నియోజవర్గం మహిళా అధ్యక్షురాలు ఆచంట అనసూయ, సోషల్ మీడియా కన్వీనర్ ఆచంట సురేష్, ఎంపిటిసిలు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గోకవరంలో...

నిడదవోలులో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీ, ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి
www.prajasakti.com

దాతలను సత్కరిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

దాతలకు విశ్రాంత ఉద్యోగుల సత్కారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుడుపూడి శివన్నారాయణ, బిల్లకుర్తి శ్రీనివాస్ రెడ్డిలను సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కే.వి.వి. రామకష్ణయ్య, అత్తిలి బాబురావులు విశ్రాంత ఉద్యోగుల భవనానికి సిమెంటు, టైల్స్, ఇతర ఉపకరణాలు అందించిన దాతలను దుశ్శాలువ, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా జీ.వేమవరం సర్పంచ్ పుణ్యమంతుల సూరిబాబు భవన నిర్మాణానికి సహకరించారని అత్తిలి బాబూరావు తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు దడాల వెంకన్న, హనుమంతరావు, కడలి ప్రకాశరావు, మందాల వీరభద్రరావు, సిఎస్ఆర్ కృష్ణమూర్తి, మంగాదేవి పాల్గొన్నారు.

'అంబటి' వ్యాఖ్యలు హాస్యాస్పదం

ప్రజాశక్తి - కాకినాడ

పవన్ కళ్యాణ్ కులరహితంగా రాజకీయాలు చేస్తూంటే మంత్రి అంబటి రాంబాబు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని జనసేన పార్టీ పీఏసీ సభ్యులు పంతం నానాజీ మండిపడ్డారు. నానాజీ స్వగృహంలో గురువారం విలేకరు లతో మాట్లాడారు. మంత్రిగా బాధ్యతలు నిర్వహించకుండా కాపులను టార్గెట్ చేసి మాట్లాడుతున్నారన్నారు. ఆఖరికి చనిపోయిన వాళ్లకు వచ్చిన బీమా సొమ్ములో కూడా వాటాలు అడుగుతూ, తాను చేసిన పనిని సమర్ధించు కుంటూ అక్రమ వసూళ్లకు పాల్పడు తున్నారని ఆరోపిం చారు. కాపులకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించాలని కాపులు కోరితే తిరస్కరించడంపై అంబటి సమాధానం చెప్పాలన్నారు. కాపుల ఆత్మాభిమానంపై అంబటి వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అనర్హులకు పింఛన్లు రద్దు చేస్తున్నామని సీఎం చెపుతున్నారని, మూడున్నరేళ్లు కళ్లుమూసుకుని ఇచ్చారా అని ప్రశ్నించారు. పింఛన్లు రద్దుపై జనసేన పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న పంతం నానాజీ

'పాఠశాలలో రాజకీయం చేస్తారా'

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

చదువులు నేర్పాల్సిన పాఠశాలలో కొమరగిరి జడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రాజకీయం చేస్తున్నారని, అలాంటప్పుడు ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రత్యక్షంగా రాజకీయాల్లోకి వస్తే మేము మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తామని వైస్ ఎంపిపి చెట్టుబత్తిన సురేష్ కుమార్ (నాని) గురువారం విలేకరులకు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు ఉచితంగా అందజేస్తున్న ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమానికి హెచ్‌ఎం నరసింహారావు ప్రొటోకాల్ పాటించకుండా స్థానిక ప్రజాప్రతినిధులను పిలవకుండా టాబ్‌లు పంపిణీ చేయడంపై అయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై హెచ్‌ఎంను వివరణ కోరగా వైస్ ఎంపీపీ నాని మండల స్థాయిలో పంపిణీ చేశారని అందువలన పిలవలేదని స్థానికంగా ఉన్న నాయకులకు ఫోన్లో తెలియజేశానన్నారు. ప్రోటోకాల్ ఉల్లంఘించిన హెచ్‌ఎంపై శాఖ పరమైన చర్యలు తీసుకునేలా ఎంఎల్ఎ దృష్టికి, తీసుకెళ తామని, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని వైస్ ఎంపిపి, కొమరగిరి నాయకులు తెలిపారు.

శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు అహల్య, ప్రత్యూష

కెసిబిఎస్‌లో వైద్య శిబిరం

ప్రజాశక్తి - కాకినాడ

ది కాకినాడ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ శతాబ్ది ఉత్సవాలు నేపథ్యంలో గురువారం సంస్థ ప్రధాన కార్యాలయంలో సంస్థ సభ్యులకు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరాన్ని కెసిబిఎస్ అధ్యక్షుడు కోసూరి శ్రీనివాస సత్యనారాయణమూర్తి ప్రారంభించారు. మెడికొవర్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం ఏర్పాటైంది. సంస్థ సభ్యులు వైద్య శిబిరానికి హాజరై వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ప్రధానంగా జనరల్ మెడిసిన్‌కు సంబంధించి డాక్టర్ అహల్యా, ఈఎన్‌టీ వైద్య నిపుణులు డాక్టర్ ఎం.ప్రత్యూష, పీఆర్వో వీరేంద్ర సేవలందించారు. కార్యక్రమంలో కెసిబిఎస్ ఉపాధ్యక్షులు రెడ్డి వీరరాజేంద్రకుమార్, కార్యదర్శి ముమ్మిడి గోవిందు, కెసిబిఎస్ డైరెక్టర్లు ముత్తా మధు, ఒబిలిశెట్టి బుచ్చిరాజు శివబాలయోగి, కోసూరి లక్ష్మీప్రసాదలావణ్య, ముమ్మిడి వెంకటరమణ, మేనేజర్ చీమలకొండ గంగాధరం తదితరులు పాల్గొన్నారు.

వికలాంగ బాలలకు ట్యాబ్ లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

వికలాంగ బాలలకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక కొండయ్యపేటలోని గోలి చిన్న కొండయ్య మున్సిపల్ పాఠశాలలో చదువుతున్న వికలాంగ బాలలు కె.కీర్తన,ఎస్.కె హనీషా,డి.హిమ సింధు, జి మేరీ మనోజ్‌లకు గురువారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కె. రత్నమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బి కనకం, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మన్ ఎం.దేవిలు, సచివాలయ కార్యదర్శి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు బేబీ రత్నం, కే ప్రసన్న, బిఎల్ సౌందర్య, భవిత స్కూల్ సంహిత, ఉపాధ్యాయులు బి దుర్గా ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యా భవనం ప్రారంభం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం వేట్లపాలెంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించుచున్న శ్రీ వివేకానంద ట్యూటోరియల్ నిర్వహణకు దాతలు సహకారంతో నిర్మించిన శ్రీ శారదా బాల వికాస్ భవనం తరగతి గదులను కలకత్తా, బేలూరు, రామకృష్ణ మఠం ఉపాధ్యక్షులు శ్రీమత్ స్వామి సుహితానంద మహారాజ్ ప్రారంభించారు. దాతలు మీనవల్లి కుసుమాంబ, అప్పలరాజు దంపతుల సహకారంతో విద్యా భవనంను నిర్మించినట్లు రామకృష్ణ సేవా సమితి కార్యదర్శి నక్కా వెంకటరమణ తెలిపారు.

చొల్లంగిలో యుబిఐ బ్రాంచ్ ప్రారంభిస్తున్న రీజనల్ హెడ్ చిన్నారావు

చొల్లంగిలో యూనియన్ బ్యాంక్ శాఖ ప్రారంభం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని చొల్లంగి పంచాయతీ పరిధిలోని నాళంవారి సత్రం సమీపంలో యూనియన్ బ్యాంక్ చొల్లంగి శాఖ కార్యాలయాన్ని యుబిఐ కాకినాడ రీజనల్ హెడ్. కెఎన్‌వి.చిన్నారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు డిపాజిట్లు, రుణాలు తదితర సేవలన్నీ గ్రామీణ స్థాయి ప్రజలకు అందుబాటులో ఉంటాయని, బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఖాతాదారులను కోరారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సిహెచ్‌వి. ప్రసాద్, ఎంపీటీసీ గర్రె సాయిలక్ష్మి, లక్ష్మీ నారాయణ, నాయకులు బూరెల వెంకటరాజు, కాపవరపు శ్రీదేవి, కందెళ్ళ గంగబాబు, కడియాల శ్రీను, మైదు హరిబాబు, యూనియన్ బ్యాంకు డిప్యూటీ రీజనల్ హెడ్. డి. వి. రంగారావు, ఎం. విశ్వనాథ రావు జే. ఎన్వి శ్రీనివాసరావు ఎం. దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

వికలాంగులకు రూ. 26 లక్షలతో ఉపకరణాల పంపిణీ

దేశ వ్యాప్త సంక్షేమ కార్యక్రమాలు : పవర్ గ్రిడ్ డిజిఎం ప్రసాద్

ప్రజాశక్తి - కాకినాడ

పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీఎస్ఆర్ కార్యక్రమం ద్వారా ఆర్టిఫిషియల్ లింబ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఆలింకో), కాకినాడ జిల్లా పరిపాలనా యంత్రాంగం సహకారంతో 123 మంది వికలాంగులకు సుమారు రూ. 26 లక్షలు విలువ చేసే 251 రకాల ఉపకరణాలు అందజేశారు. కాకినాడ అంబేద్కర్ భవన్‌లో గురువారం వికలాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పవర్‌గ్రిడ్ డీజీఎం ఎస్ఎస్ఆర్కే ప్రసాద్ మాట్లాడుతూ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, కార్పొరేట్ సామాజిక బాధ్యతగా దేశ వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ స్ఫూర్తిని ఇతర సంస్థలు అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాకినాడ జిల్లా సీపీవో పి.త్రినాథ్, జిల్లా దివ్యాంగుల సంక్షేమ అధికారి వి.కామరాజు, కాకినాడ రూరల్ ఎంపిడిఒ జె.శ్రీనివాసులు హాజరయ్యారు.

ఉపకరణాలు అందజేస్తున్న డిజిఎం ప్రసాద్

హౌసింగ్ లబ్ధిదారులతో ముఖాముఖి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలను మరింత వేగవంతం చేసే దిశగా గురువారం 2, 3, 4, 6, 28,29 డివిజన్ల సచివాలయాల్లో లబ్ధిదారులతో నగరపాలక సంస్థ కమిషనర్ ముఖాముఖీ ఏర్పాటు చేశారు. కొన్ని డివిజన్లకు కమిషనర్ కె.రమేష్, ఎడిసి సీహెచ్ నాగనరసింహారావు స్వయంగా లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రత్యేకాధికారులు, గృహ నిర్మాణ శాఖ ఎఇలు, కాంట్రాక్టర్లు, ఏమినిటీ కార్యదర్శులు, లబ్ధిదారులను ఒకేచోట సమావేశ పరిచారు. ఇప్పటికే బేస్‌మెంట్ పూర్తి చేసుకున్న లబ్ధిదారులు 2వ దశ నిర్మాణాలకు నిధులు సమకూర్చుకోవడం, నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు తీసుకోవలసిన చర్యలపై కమిషనర్ లబ్ధిదారులకు సూచనలు ఇచ్చారు. ప్రస్తుత వాతావరణం ఇళ్ళ నిర్మాణాలకు అనుకూలంగా ఉన్నందున లబ్ధిదా రులు వేగంగా ముందుకు రావాలని కమిషనర్ సూచించారు.

అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహా రావు మాట్లాడుతూ నిర్మాణపరంగా లబ్ధిదా రులకు ఎటువంటి సందేహాలు, సమస్యలు ఉన్నా అధికారులను సంప్రదించి నివత్తి చేసుకుని ఇంటిపనులను వేగవంతం చేసుకోవాలని కోరారు. సమావేశంలో మేనేజర్ కర్రి సత్య నారాయణ, టిపిఆర్‌ఒ మానే కృష్ణమోహన్, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

చేనేత కార్మికునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక గౌరీ కోనేరు సెంటర్లోని ముప్పన రామారావు చేనేత వర్గాల కమ్యూనిటీ భవనం కమిటీ ఆధ్వర్యంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న చేనేత కార్మికుడు కనకం సూరయ్యకు గురువారం వైద్య ఖర్చులు నిమిత్తం కమిటీ ఛైర్మన్ జెట్టి రాజబ్బాయి రూ 5 వేలు అందజేశారు. కార్యక్రమంలో నక్కిన భద్ర రావు, దోర నాగేశ్వరరావు, బనిశెట్టి సత్యనారాయణ, అల్లాడ రామకృష్ణ, మలిపెద్ది సత్యనారాయణ, జిలగం నాగేశ్వరరావు, వాసా భానుమూర్తి పాల్గొన్నారు.

సూరయ్య కు సహాయం అందజేస్తున్న రాజబ్బాయి

వల్లభ స్వామి ఆలయానికి జనరేటర్ బహూకరణ

దాతలు బహూకరించిన జనరేటర్

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం తిరుపతిలోని శంగార వల్లభ స్వామి ఆలయానికి యూఎస్ఏ కి చెందిన తుర్లపాటి రాఘవేంద్రరావు,ఆదిలక్ష్మి దంపతులు రూ.4.72 లక్షలు విలువ చేసే 40 కె.వి జనరేటర్ అందజేసినట్లు గురువారం ఆలయ కార్యనిర్వహణాధికారి పులి నారాయణమూర్తి తెలిపారు.

తొక్కిసలాట మృతులకు టిడిపి నివాళి

ప్రజాశక్తి- కాకినాడ కార్పొరేషన్

నెల్లూరు జిల్లా కందుకూరు బహిరంగ సభలో ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు, పేరాబత్తుల రాజశేఖర్, నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత ఆయుష్ వైద్య శిబిరం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

రాజయోగిని బ్రహ్మకుమారి రజనీ దీదీ 60వ జన్మదినం సందర్భంగా కాకినాడ రాజాజీ వీధిలోని బ్రహ్మకుమారిస్ ఆశ్రమంలో గురువారం బ్రహ్మకుమారిస్ కాకినాడ శాఖ, ఏపీ ప్రభుత్వ ఆయుష్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో కీళ్లనొప్పులు, అలర్జీలు, పక్షవాతం, సైన సైటీస్, సయాటికా, నడుమునొప్పులు, తలనొప్పి, మోకాళ్ళ నొప్పులు, మల బద్ధకం, దగ్గు, ఆయాసం, సమస్యలపై 8మంది ఆయుర్వేద, యునాని, హెూమియో వైద్యులు నాగేశ్వరరావు, కె.మోహం బాబు, జి.రఘునాథ్, పి.మాధవి, ఎమ్.విజయ ప్రతిభ, ఎం.నీరజ, కె.విజయలక్ష్మి, ఎండి. షహనాథ్ అలీ పర్యవేక్షణలో రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కాకినాడ, పరిసర ప్రాంతాల్లో ప్రజలు వైద్య సేవలు వినియోగించుకున్నారు.

IN THE COURT OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT KAKINADA
Present Smt.P.Rama Lakshmi Patnaik
District Registrar Kakinada.
A.A.C.F.No.65/2022
Between:
M/s.Kalyani Krishna Chits pvt, Ltd., rep By its Managing Director Yennam Venkata Ramana Murthy ...Disputant
And
Samanthapudi Suresh Kumar and Others ...Opponents
1.Samanthapudi Suresh Kumar, S/o.Suryanarayana, D.No.2-1-74, Mandavai Street, Kakinada.
2.Tatapudi Niharika, D/o.Joshuva Nihar, D.No.10-3-16/3, Medurivari Street, Ramaraopeta, Kakinada.
3.Samanthapudi Radhika, W/o.Suresh Kumar, D.No.2-1-74, Mandavari Street, Perrajupeta, Kakinada.
4.Samanthapudi Kishore Kumar, S/o.Suryanarayana, D.No.2-1-74, Mandavari Street, Perrajupeta, Kakinada.
సదరు పై నెంబరు కేసునందు మీకు ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసియున్న ప్పటికిన్నీ ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున ది.24-01-2023 సం॥ తేదీన ఉదయం 10.30 ని॥లకు పై నుదహరించిన ఆఫీసు వారి యెదుట హాజరు కావలయును. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
N.S.R.N.CHOWDARY
Advocate, Kakinada.
Cell: 98432 22565

ధరలు పెంచి దోచుకుంటున్న ప్రభుత్వం

ప్రజాశక్తి- కాకినాడ కార్పొరేషన్

నిత్యావసర వస్తువులు ధరలు భారీగా పెంచి సామాన్యుని కష్టపడి సంపాదించిన సొమ్మును వైసిపి ప్రభుత్వం దోచుకుంటుందని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు విమర్శించారు. గురువారం 29 వ డివిజన్‌లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో కొండబాబు వైసిపి ప్రజావ్యతిరేక విధానాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీచేశారు. నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, చొల్లంగి వీరబాబు, డివిజన్ నాయకులు చింతలపూడి రవి, అమలకంటి బలరామ్, కరకవలస పద్మావతి, పొన్నాడ బ్రహ్మానందం, పెద్దిరెడ్డి శ్రీను, బంగారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. **తాళ్లరేవు** మండలం పిల్లంక పంచాయతీ పరిధిలో సాగి బాబ్జి రాజు, మోపూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రజల వద్దకు వెళ్లి వారి ఇబ్బందులను తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మందాల గంగ సూర్యనారాయణ, టేకుమూడి లక్ష్మణరావు, ఉంగరాల వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ మట్టపర్తి శ్రీనివాస్, బోయిడి వేణుగోపాల్, బుచ్చిరాజు, తదితరులు పాల్గొన్నారు.

కాకినాడలో 29వ వార్డు ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న వనమాడి కొండబాబు

పిల్లంకలో ప్రజల ఇబ్బందులను తెలుసుకుంటున టిడిపి నాయకులు

నేరాలు ఘోరాలు

రామన్నపాలెంలో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

పొన్నాడ పంచాయతీ పరిధిలో ఉన్న రామన్నపాలెంలో జి బాబురావు గహంలో గురువారం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం పూజ నిమిత్తం ఇంట్లో దీపారాధన చేసి వేరే పనుల్లో ఉండగా ఒకసారిగా మంటలు చెలరేగాయని దీంతో బీరువా సోఫా తదితర గృహోప కరణాలు దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బందికి సమా చారం వారు మంటలను అదుపు చేశారు. సుమారు రూ.లక్ష యాభై వేల ఆస్తి నష్టం వాటిల్లిందని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

సిఐటియు జిల్లా కమిటీకి సామర్లకోట నుంచి ముగ్గురు ఎంపిక

ప్రజాశక్తి - సామర్లకోట

పిఠాపురం పట్టణంలో ఈ నెల 27,28 తేదీలలో జరిగిన కాకినాడ జిల్లా సీఐటీయూ 11 వ మహాసభలో సామర్లకోట మండలం నుండి నాయకులు జిల్లా కమిటీ సభ్యులుగా ముగ్గురు ఎన్నికయ్యారు. జిల్లా కార్యదర్శిగా బాలం శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులుగా నరవ సురేష్ కుమార్, విప్పర్తి కొండలరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల కమిటీ సభ్యులు ,ప్రజాతంత్ర వాదులు పలువురు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పకుర్తి ఈశ్వరరావు,నాళం సత్యనారాయణ, నాగమణి, బాలం లక్ష్మీ, ఎస్తేరు రాణి, మహాలక్ష్మీ, మాణిక్యం, గోవిందరావు పాల్గొన్నారు.

CHANGE OF NAME
I, DONDAPATI USHASRI (New Name) W/o DONDAPATI MURALI, Previously DONDAPATI USHASREE (Old Name), D.No.3-07, Ramarajulanka Village, Malikipuram Mandal, Dr. B.R.Ambedkar Konaseema District, Andhra Pradesh, Now Changed My Name From DONDAPATI USHASREE (Old Name) to DONDAPATI USHASRI (New Name). Use My New Name For all further Transactions.

IN THE COURT OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT KAKINADA
Present Smt.P.Rama Lakshmi Patnaik
District Registrar Kakinada.
A.A.C.F.No.63/2022
Between:
M/s.Kalyani Krishna Chits pvt, Ltd., rep By its Managing Director Yennam Venkata Ramana Murthy ...Disputant
And
Samanthapudi Suresh Kumar and Others ...Opponents
1.Samanthapudi Suresh Kumar, S/o.Suryanarayana, D.No.2-1-74, Mandavai Street, Kakinada.
2.Samanthapudi Radhika, W/o.Suresh Kumar, D.No.2-1-74, Mandavari Street, Perrajupeta, Kakinada.
3.Samanthapudi Kishore Kumar, S/o.Suryanarayana, D.No.2-1-74, Mandavari Street, Perrajupeta, Kakinada.
సదరు పై నెంబరు కేసునందు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు ది.24-01-2023 సం॥ తేదీన ఉదయం 10.30 ని॥లకు పై నుదహరించిన ఆఫీసు వారి యెదుట హాజరు కావలయును. లేనియెడల మీ పరోక్షమున తీర్మా నించబడును.
N.S.R.N.CHOWDARY
Advocate, Kakinada.
Cell: 98432 22565

వేలం ప్రకటన
IN THE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE, KAKINADA
E.P. No.32/2021 in O.S. No.1089/2019
Between:
Medisetti Veerababu ...DHr
and
Kalpesh Kumar Jain ...JDr
పై నెంబరు అమలు గ్రంధములో JDr వద్ద నుండి DHrకు రావలసిన డిక్రీ బాకీకి గాను JDr తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని వేలపు యిస్తీహార్లు షరతులకు లోబడి ది.20-01-2023 తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ల లగాయితూ పై శ్రీ కోర్టువారి ఎదుట బహిరంగ వేలం వేయుదురు. సదరు JDr తాలూకు ఈ దిగివ దాఖలా ఆస్థిని ఎవరైననూ పాడదలచినవారు వచ్చి సదరు వేలం పాడుకోవలెను. వివరముల కొరకు పై శ్రీకోర్టు నజారత్ నందు గాని, DHr అడ్వకేటు గారి ఆఫీసునందు గాని తెలుసుకొనవలెను.
A-SCHEDULE: All that piece and parcel of 370.2 sq.yards or 309.52 sq.meters of site in Old Ward No.8, New Ward No.16, Block No.35, relating to D.No.35-5-14 and 35-5-15 at Rajaji Street, Kakinada, Kakinada Mandal, Kakinada Municipality, Kakinada Sub-Registry, East Godavari District within the following bounaries:
Item No.1: 82.08 sq.yards:
East: 49 feet 3 inches or 15.01 meters - Site and house of Ponibai, **West:** 49 feet 3 inches or 15.01 meters - House of China Latchanna, **North:** 15 feet or 4.57 meters - Rajaji Street, **South:** 15 feet or 4.57 meters - Second Item.
Item No.2: 288.12 sq.yards:
East: 42 feet 10 and half inches - Site and house of Smt. Ponibai, **West:** 42 feet 10 and half inches - House of Nalam China Latchanna, **North:** 60 feet 6 inches - First item to some extent and site and house of Smt. Ponnibai to some extent, **South:** 60 feet 6 inches - Site belongs to Sri M.Venkatesh.
An undivided and unspecified share in the above schedule site comes to 46.275 sq.yards or 38.691 sq. meters with all easementary rights, common way etc.
B-SCHEDULE:
A three bed roomed apartment in the storied building called **"Grandhi Residency"** bearing Flat No.**F-2 in First Floor** with a plinth area of 1092 sq. feet including balconies in the A-Schedule property.
DHr Value: Rs.15,00,000/-
Amin Value: Rs.25,00,000/-
JDr Value: Not given
జి.సునీత, అడ్వకేట్
దంటువారి వీధి, కాకినాడ
సెల్: 9491202323

సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి సాధ్యమని కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. సచివాలయ కన్వీనర్లను, గృహ సారథులను రాష్ట్రంలో నియమించేందుకు గురువారం ఆయన జొన్నాడ రైతు భవనంలో వైసిపి శ్రేణులు, అధికార యంత్రాంగంతో ఆయన అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించవలసిన బాధ్యత ఉందన్నారు. ప్రతి గ్రామ సచివాలయానికి వైసిపి తరపున ముగ్గురు కన్వీనర్లను, గృహ సారథులను నియమించుకోవాలని సూచించారు. నియమితులైన వారు 15 రోజుల వ్యవధిలో అన్ని కుటుంబాలను కలవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, తహశీల్దార్ జి.లక్ష్మీపతి, ఎంపిడిఒ కె.జాన్ లింకన్, నెక్కంటి వెంకటరాయుడు, రావాడ సత్తిబాబు, నామాల శ్రీనివాస్, సర్పంచ్ కట్టా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి

తొండవరం ఎంపిటిసి సభ్యునికి పితృ వియోగం

ప్రజాశక్తి - అంబాజీపేట

వాకలగరువు, తొండవరం గ్రామాల ఎంపిటిసి సభ్యుడు వాకపల్లి కాశీ విశ్వనాథంకు పితృ వియోగం కలిగింది. ఆయన తండ్రి సూర్య భాస్కరం(83) గురువారం మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. వాకలగరువు, తొండవరం సర్పంచ్‌లు పేరాబత్తుల రామలింగరాజు, మద్దింశెట్టి సుబ్బారావు, మండల నాయకులు, పలువురు ఎంపిటిసి సభ్యులు, నాయకులు సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు.

వాకపల్లి సూర్యభాస్కరం (ఫైల్)

సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - అమలాపురం(అల్లవరం)

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. అల్లవరం మండలం కోడూరుపాడులో గురువారం గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మంత్రి పినిపే విశ్వరూప్, డాక్టర్ పినిపే శ్రీకాంత్ పాల్గొని గడపగడపకు తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, స్థానిక సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డులు, పింఛన్ల పునరుద్ధరణకు వినతి

ప్రజాశక్తి -మామిడికుదురు

తొలగించిన రేషన్ కార్డులను, పెంక్షన్‌లను పునరుద్ధరించాలని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, మాజీ జెడ్‌పి ఛైర్మన్ నామన రాంబాబు ఆధ్వర్యంలో మామిడికుదురు మండల తహశీల్దార్‌కు గురువారం వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో మొల్లేటి శ్రీనివాస్, ఈలి శ్రీనివాస్, సూదా బాబ్జి, వర్ధనీడి బాబ్జి, బోనం బాబు, కంచి విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.

'కందుకూరు' మృతులకు నివాళి

ప్రజాశక్త-మామిడికుదురు

నెల్లూరు జిల్లా కందుకూరులో నారా చంద్రబాబు రోడ్డు షోలో జరిగిన అప శృతిలో చనిపోయిన టిడిపి కార్యకర్తలకు గురువారం పలువురు పార్టీ నాయకులు నివాళులు అర్పించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మొల్లేటి శ్రీనివాస్, ఈలి శ్రీనివాస్, సూద బాబ్జి, వర్ధనీడి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షునిగా సుధాకర్

ప్రజాశక్తి - కాట్రేనికోన

కాట్రేనికోన మండల సర్పంచ్ ల సమాఖ్య అధ్యక్షునిగా కాట్రేనికోన సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ ఎన్నికైనట్లు అధికార పార్టీ నాయకులు తెలిపారు. గురువారం కాట్రేనికోన మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పలువురు సర్పంచులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధాకర్‌ను ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్, జెడ్‌పిటిసి సభ్యుడు నేల కిశోర్ కుమార్, పాలెపు ధర్మారావు, నల్ల నరసింహ మూర్తి, పలువురు సర్పంచులు, వైసిపి నాయకులు అభినందించారు.

గంటి సుధాకర్

టిడ్కో నివాసితులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

ప్రజాశక్తి - మండపేట

టిడ్కో నివాసితులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అధ్యక్షతన జరిగింది. ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, ఎక్స్ అఫిషియో సభ్యులు ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావులు హాజరయ్యారు. అజెండాలోని తొలి అంశం టిడ్కో ప్లాట్లకు విద్యుత్ కనెక్షన్లు సంబంధించి అంశం చర్చకు వచ్చినపుడు ఎంఎల్‌సి, ఎంఎల్ఎ, కౌన్సిల్ సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఎంఎల్‌సి మాట్లాడుతూ పట్టణ పరిధిలోని చెత్త సమస్యను పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామన్నారు. డంపింగ్ యార్డ్ కోసం 2.75 సెంట్ల భూమిని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అనంతరం కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉందన్నారు. స్థానిక సత్య శ్రీ రోడ్డులోని ఆక్రమణలో ఉన్న శ్మశాన వాటిక విషయంలో చర్యలు చేపట్టాలన్నారు. సమా వేశంలో కౌన్సిల్ విప్ పోతంశెట్టి వరప్రసాద్, కమిషనర్ టి. రామకుమార్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

'పథకాల్లో కోతలు విధిస్తున్న వైసిపి ప్రభుత్వం'

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

పేదలకు అందిస్తున్న పథకాల్లో కోతలువిధించడమే వైసిపి ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు విమర్శించారు. గురువారం కపిలేశ్వరపురం అచ్యుతాపురంలో నిర్వహించిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా పింఛన్లు తొలగిస్తున్నారంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఒంటరి మహిళ పెన్షన్ 35 ఏళ్ల వయసు నుంచి 50 ఏళ్ల వయస్సుకు పెంచడం, నిరుద్యోగ భృతి నిలిపివేయడం, ధరలు పెంచడం, అన్న క్యాంటీన్ మూసివేత, వంటి ప్రజా వ్యతిరేక విధానాలను గురిచేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. గ్రామంలో ఆయన ఇంటింటికి పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ రెడ్డి ప్రసాద్, పుచ్చల శ్రీనివాస్, కొప్పిశెట్టి వాసు, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT KAKINADA
Present Smt.P.Rama Lakshmi Patnaik
District Registrar Kakinada.
A.A.C.F.No.64/2022
Between:
M/s.Kalyani Krishna Chits pvt, Ltd., rep By its Managing Director Yennam Venkata Ramana Murthy ...Disputant
And
Samanthapudi Suresh Kumar and Others ...Opponents
1.Samanthapudi Suresh Kumar, S/o.Suryanarayana, D.No.2-1-74, Mandavai Street, Kakinada.
2.Tatapudi Niharika, D/o.Joshuva Nihar, D.No.10-3-16/3, Medurivari Street, Ramaraopeta, Kakinada.
3.Samanthapudi Radhika, W/o.Suresh Kumar, D.No.2-1-74, Mandavari Street, Perrajupeta, Kakinada.
4.Samanthapudi Kishore Kumar, S/o.Suryanarayana, D.No.2-1-74, Mandavari Street, Perrajupeta, Kakinada.
సదరు పై నెంబరు కేసునందు మీకు ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసియున్న ప్పటికిన్నీ ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనియుండ లేదు. కావున మీరు ది.24-01-2023 సం॥ తేదీన ఉదయం 10.30 ని॥లకు పై నుదహరించిన ఆఫీసు నందు హాజరు కావలయును. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
N.S.R.N.CHOWDARY
Advocate, Kakinada.
Cell: 98432 22565

GOVERNMENT OF ANDHRA PRADESH
ROADS AND BUILDINGS DEPARTMENT
e-procurement Short Term Tender Notice No.14/TO/2022-23, Dt.29.12.2022
Tenders are invited by the Executive Engineer (R&B) Kakinada for the following works
1) "Urgent Repairs to kakinada-Amalapuram - Nasapuram - Ferry road (SH-14)from Km.1/000 to 7/2 in Kakinada District." costing Rs.35.00 Lakhs from the registered class IV & above civil contractors on LS contract system
2)"Urgent repais to Reconstruction of Pipe Culvert at Km.3/140 of K.N.F road - A.Vizayanagaram (Via) Durgada" Costing Rs.8.00 Lakhs form the registered Class V & above civil contractors on LS contract system.
Last date for receipt of tenders for the above work 03.01.2023 up to 4.00 P.M.
Further details can be seen at "e" procuremenet market place : "www.eprocurement.gov.in"
Name and Address: Executive Engineer (R&B) Division, Kakinada.
Phone No.0884-2367626.
Sd/- Executive Engineer (R&B), Kakinada.